www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 3 ఏప్రిల్ 2024

డంపింగ్ యార్డులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి మండపేట

మండపేట పట్టణ పరిధిలోని డంపింగ్ యార్డ్ రోడ్డులో మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. డంపింగ్ యార్డ్ రోడ్డుకు ఇరువైపులా తుప్పలు, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో పాటు చెత్తను డంప్ చేయడానికి వచ్చే కార్మికులు అష్టకష్టాలు పడుతుండేవారు గంటలకొద్దీ సమయాన్ని చెత్త డంప్ చేయడం కోసం వెచ్చించాల్సి వచ్చేది.ఈ సమస్యలను దష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ బి.రాము, సానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్య తదితరులు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో ఈ ప్రాంతం ఎంతో పరిశుభ్రంగా ఉంది. అంతేకాకుండా ఇక్కడ మొక్కలను కూడా పెంచి ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

- 19 అసెంబ్లీ , 2 ఎంపీ స్థానాలకు ప్రకటన
- పదేళ్ల విరామం తరువాత బరిలోకి కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు
- రాజమహేంద్రవరం ఎంపీ స్థానానికి గిడుకు రుద్రరాజు పోటీ

ఎంఎం.పల్లంరాజు
కాకినాడ, ఎంపీ అభ్యర్థి

గిడుగు రుద్రరాజు
రాజమండ్రి, ఎంపీ అభ్యర్థి

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పోటీ చేస్తున్న స్థానాలను పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించింది. కాకినాడ పార్లమెంటు స్థానానికి కేంద్ర మాజీ మంత్రి ఎంఎం.పల్లం రాజు, రాజహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా గిడుగు రుద్రరాజు పేర్లు ఖరారు అయ్యాయి. అలాగే కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పోటీ చేస్తున్న అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. తుని నుంచి గాలెం శ్రీనివాసరావు, ప్రత్తిపాడు నుంచి ఎన్‌వివి.సత్యనారాయణ, పిఠాపురం నుంచి మాదేపల్లి సత్యానందరావు, కాకినాడ రూరల్ స్థానం నుంచి పిల్లి సత్యలక్ష్మి, పెద్దాపురం తుమ్మల దొరబాబు, అనపర్తి డాక్టర్ యల్ల శ్రీనివాసరావు, కాకినాడ సిటీ చెక్క నూకరాజు, రామచంద్రాపురం కోట శ్రీనివాసరావు, ముమ్మిడివరం పాలెపు ధర్మారావు, అమలాపురం(ఎస్‌సి) అయితాబత్తుల సుభాషిణి, రాజోలు(ఎస్‌సి) సరళ ప్రసన్నకుమార్, కొత్తపేట నుంచి రౌతు ఈశ్వరరావు, మండపేట నుంచి కామన ప్రభాకర్రావు, రాజానగరం నుంచి ఎం.వెంకట శ్రీనివాస్, రాజమహేంద్రవరం సిటీ నుంచి బోడా లక్ష్మీవెంకటప్రసన్న, రాజమహేంద్రవరం రూరల్ స్థానం నుంచి బాలేపల్లి మురళీధర్, జగ్గంపేట నుంచి మారోతు వివి.గణేశ్వరరావు, కొవ్వూరు(ఎస్‌సి) అరిగెల అరుణకుమారి, నిడదవోలు నుంచి పెద్దిరెడ్డి సుబ్బారావు పేర్లను ప్రకటించారు.

మళ్లీ ఎన్నికల బరిలోకి పల్లం రాజు

కాకినాడ జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి ఎంఎం. పళ్ళంరాజు పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికల బరిలోకి దిగారు. కాకినాడ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ఆయన్ని ఎంపిక చేసింది. సుదీర్ఘకాలంగా కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంతో ఆయన కుటుంబానికి అవినాభావ సంబంధం ఉంది. ఆయన తాత, తండ్రి కూడా కాకినాడ పార్లమెంటు స్థానానికి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించారు. తాత పళ్లంరాజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా, రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. తండ్రి సంజీవరావు ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఎలక్ట్రానిక్స్ మంత్రిగా సేవలందించారు. ఈయన మూడు సార్లు ఎంపీగా విజయం సాధించారు. రెండు సార్లు కేంద్రమంత్రిగా పని చేశారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో రక్షణ,మానవ వనరుల శాఖామంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014, 2019 ఎన్నికల్లో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. పిసిసి అధ్యక్షులు షర్మిల, రాహుల్ సూచనల మేరకు ఆయన మళ్లీ పోటీకి దిగుతున్నారు.

పళ్లం రాజు తొలిసారిగా 1989 ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1991లో తోట సుబ్బారావు చేతిలో ఓటమి పాలయ్యారు. 1996, 98, 99 ఎన్నికల్లో కూడా ఆయనకు ఓటమి తప్పలేదు. 1999 ఎన్నికల్లో మాత్రం అసెంబ్లీకి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2004లోనూ, 2009 లోనూ వరుసగా విజయం సాధించారు. 2014లో మాత్రం కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా తారుమారు కావడంతో పళ్ళంరాజు ఆశలు గల్లంతయ్యాయి. 2019 ఎన్నికల్లో బరిలోకి దిగుదామని ఆశించినా పరిస్థితులు కలిసి రాలేదు. ఈ నేపథ్యంలోనే 2024 ఎన్నికల్లో ఆయన బరిలోకి దిగడంతో ఆసక్తికరంగా మారింది. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాజకీయంగా చర్చనీయాంశం కాబోతుంది. మెట్ట ప్రాంతంలో సొంత సామాజిక వర్గంలో ఈయనకు ఫాలోయింగ్ కూడా ఉంది. జిల్లా వ్యాప్తంగా బంధుత్వాలు కూడా ఉన్నాయి. అనుచరులు కూడా పెద్ద సంఖ్యలోనే నేటికీ ఉన్నారు. దీంతో ఆయన గెలుపే లక్ష్యంగా ప్రచారం జరుపనున్నారు.అలాగే రాజమహేంద్రవరం నుంచి సీనియర్ నాయకులు గిడుకు రుద్రరాజు బరిలోకి దిగనున్నారు. కాంగ్రెస్‌లో ఆది నుంచి ఆయన పెద్ద నాయకునిగా ఉన్నారు. ఆయన కూడా ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

ఎన్నికల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి శ్రీధర్

ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీస్, డిఎస్‌పి స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితముగా పాటించాలని ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిం చేందుకు సమర్ధవంతంగా, నిష్పక్షపా తముగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించేందుకు సన్నద్ధంగా ఉండాలి అని అధికారులకు సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుంచి పోలింగ్ వరకు చేపట్టాల్సిన రోజు వారి విధులపై చెక్ లిస్ట్ తయారుచేసి, ఆ చెక్ లిస్టు ప్రకారం కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, అందుకనుగుణంగా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్ట్ బలోపేతంకు సమన్వయం అవసరమన్నారు. జిల్లాలో 6 జిల్లా చెక్ పోస్టులు, ఒక అంతరాష్ట్ర చెక్ పోస్ట్ నందు సీజర్స్ ముఖ్యమన్నారు. చెక్ పోస్టులలో సిబ్బంది 24 గంటలు వాహనాలు తనిఖీ చేస్తూ తరలించే మద్యం, నగదును సీజ్ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా రెవెన్యూ అధికారులతో కలసి సమన్వయముతో పని చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా, డిఎస్‌పిలు మహేశ్వర రావు, రామ కష్ణ, రమణ, గోవింద రావు, ట్రయినీ డీఎస్పీ విష్ణు స్వరూప్, ఎఆర్‌డిఎస్‌పి విజయ సారధి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -ఆత్రేయపురం

మండలంలోని అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలైన ఆత్రేయపురం, మెర్లపాలెం మరియు ర్యాలి గ్రామములలో పోలింగ్ బూత్ లను కొత్తపేట ఎన్నికల అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి జివివి.సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. స్థానిక తహశీల్దార్ ఎం. వెంకట రామయ్య, ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ లకు పలు సూచనలు ఇచ్చారు కార్యక్రమం లో మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్, ఎంఇఒ పచ్చా సాహెబ్, అధికారులు పాల్గొన్నారు.

సర్వ మతాల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తా...

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం, యు.కొత్తపల్లి

రాజకీయ పార్టీ అధినేతగా సర్వ మతాలు, సర్వ ధర్మాల పట్ల సమాన బాధ్యతతో వ్యవహరిస్తానని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా మంగళవారం పిఠాపురం పట్టణంలోని చారిత్రక ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చిని సందర్శించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడతాడు' అన్న బైబిల్ సూక్తే తనకు దిక్సూచీ అన్నారు. పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, క్రైస్తవ మత పెద్దలు ఎలీషా బాబు, తమోఫిలిన్, గువ్వల సాల్మన్ రాజు పాల్గొన్నారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం పొన్నాడలో బషీర్ బీబీ ఔలియా (బంగారు పాప) దర్గాను ఆయన సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చందనం పూసి, వస్త్రం సమర్పించారు. తరువాత మహిళలు, రైతులు, కార్మికులు, యువత, ఆటో డ్రైవర్లు తదితరులను కలిసి మాట్లాడారు.

అనుమతి లేక మహిళా సమావేశం వాయిదా

యు.కొత్తపల్లిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం మధ్యాహ్నం తర్వాత పవన్ కళ్యాణ్ మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనుమతులు లేవని అధికారులు తెలియజేయడంతో పవన్ కళ్యాణ్ వారితో పూర్తిస్థాయిలో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఎటువంటి రాజకీయ ప్రసంగాలు లేకుండానే ఆయన పది నిమిషాలు ఉండి వెనుతిరిగారు. 48 గంటలకు ముందే అనుమతి కోసం దరఖాస్తు చేసినా అధికారులు పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. నియోజకర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

మహిళలతో కరాచలనం చేస్తున్న పవన్‌కళ్యాణ్

ధాన్యం కొనుగోలుపై అవగాహన

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం రబీ సీజన్ 2023 - 24 సంవత్సరానికి సంబంధించి ధాన్యం కొనుగోలు పై అవగాహనా సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండల స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులు, పిఎసిఎస్ కార్యదర్శులు, వ్యవసాయ సహాయకులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు వరి విస్తీర్ణం ఆధారంగా ఎబిసి కేటగిరి ఆర్‌బికెలకు అవసరమయ్యే గోనె సంచులను మ్యాపింగ్ చేసిన మిల్లుల ద్వారా ముందుగానే సిబ్బంది తీసుకోవాలన్నారు. రైతులు ఆర్‌బికె ద్వారా ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లలో కనీస మద్దతు ధర ఉంటే రైతు ఇష్టపూర్వకంగా అమ్ముకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ. కొండలరావు, మండలంలోని క్షేత్రస్థాయి సిబ్బంది, పాల్గొన్నారు

నేడు ద్రాక్షారామంలో చంద్రబాబు బహిరంగ సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామం బోసు బొమ్మ సెంటర్ వద్ద టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేసే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలి రావాలని టిడిపి నాయకులు తెలిపారు. టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్, టిడిపి నాయకులు రేవు శ్రీను, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కంచుమర్తి బాబురావు, పెకేరు బాబ్జి, రవ్వ భూషణం, సలాది శ్రీను, పప్పుల సాయిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

212 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని మసకపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 212 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ముగ్గురిని జిల్లా వైద్య కేంద్రానికి రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు మోహన్ బాబు, డాక్టర్ అరవింద ఫణి కుమార్ వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. మసకపల్లి పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు ఈ వైద్య శిబిరానికి తరలివచ్చారు.

కార్టూ'నిజం'



మరో శవం డోర్ డెలివరీ

నిరంతరం తాగునీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వేసవిలో మంచినీటి అవసరాలు పెరుగుతాయని దానికి అనుగుణంగా పట్టణంలోని ప్రజలకు నిరంతరాయంగా మంచినీటిని సరఫరా చేసుందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసులు సూచించారు. మంగళవారం వెల్ల వాటర్ ప్లాంట్ ను ఆయన డిఇ, దుర్గాప్రసాద్, ఇతర అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఇక్కడ 25 ఎకరాల్లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లో మూడు నెలలకు సరిపడా మంచినీరును సిద్ధం చేసుకోవాలని, మంచినీటి క్లోరినేషన్ పరిశుభ్రత విషయంలో రాజీ లేకుండా స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ఆయన వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు ఆదేశించారు. వెల్ల ట్యాంకు 500 మిలియన్ లీటర్ల కెపాసిటీతో మొత్తం పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు అందిస్తుందని దీనిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న మంచినీటిని వారు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం వాటర్ ప్లాంట్ చుట్టూ గల కొబ్బరితోటను,మామిడి పండ్ల మొక్కలును మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసు, డిఇ పరిశీలించి సిబ్బంది కి వేసవిలో మొక్కలకు నీటి ఎద్దడి రాకుండా పలు సూచనలు చేశారు. వారి వెంట వాటర్ ట్యాంక్ సప్లై సిబ్బంది, ఫిట్టర్,ఎలక్ట్రీషియన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్ల గ్రామం వద్ద గల వాటర్ ట్యాంకు పరిశీలిస్తున్న అధికారులు

పరిసరాల శుభ్రతతో వ్యాధుల నిర్మూలన

ప్రజాశకి-ఆలమూరు

మన నివాసాల పరిసరాలలో పరిశుభ్రతతో వ్యాధుల నిర్మూలన సాధ్య పడుతుందని పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ సువర్చల, డాక్టర్ మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని చొప్పెల్ల పిహెచ్‌సి పరిధి 9 గ్రామాల వైద్య సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలు చేసే కొన్ని అశ్రద్ధ పనుల వల్ల రోగాల బారిన పడుతూ ఉంటారన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకుని అనునిత్యం వారికి గుర్తుచేస్తూ జాగ్రత్తగా ఉండేలా చూడాలన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యనారాయణ, హెచ్‌విఎఆర్‌బి మణి, హెచ్‌ఎస్ శివప్రసాద్, ఎఎన్‌ఎంలు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారులు

తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లాలో గల తాగునీటి సమస్యలపై నమోదు అవుతున్న ఫిర్యాదులు పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయం నందు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి డి. రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టోల్ ఫ్రీ నెంబరు 1800-425-2532 ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

కోనసీమ జిల్లాలోని గ్రామీణ ప్రజలకు ఎక్కడైనా ఈ వేసవి లో తాగునీటి సమస్య ఉత్పన్నమైతే పైన తెలియపర్చిన టోల్ ఫ్రీ నెంబరుకు డయల్ చేసి సమస్యను తెలియ చేసి పరిష్కార మార్గాలు పొందవ చ్చునని డిపిఒ తెలిపారు. ఈ కాల్ సెంటరు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందన్నారు. కాల్ సెంటరునకు కాల్ చేసిన వారి మొబైల్ నెంబరు, సమస్య ఉన్న ప్రాంతం వివరాలు తెలియజేస్తే సంబందిత శాఖాధికారులు ఆదే రోజు లేదా మరుసటి రోజున ఫిర్యాదు ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. జిల్లా ప్రజలు అందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తాగునీటి సమస్యలను అధిగమించాలని ఆయనకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నష్ట పరిహారం చెల్లించాలని రైతుల నిరసన

ప్రజాశక్తి -మామిడికుదురు

గత ఏడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలంటూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రైతు లు నిరసన తెలిపారు. గతంలో బటన్ నొక్కి పరిహారం బ్యాంకుల లో అకౌంట్ లో జమ చేశారని ప్రకటించారు. ఇంతవరకు ఎవరి ఖాతాలలో జమ కాలేదని రైతులు వాపోయారు తక్షణమే అధికారులు స్పందించి పరిహారం అందించాలని విన్నవించారు ఈ నిరసన కార్యక్రమం లో రైతులు తాటికాయల ఉదయభాస్కర్, అప్పారి వెంకటేశ్వర్రావు, ఆర్ అనందకుమార్, సత్తి ధర్మారావు, కుడిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతులు

నామినేషన్ల ప్రక్రియపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

నామినేషన్లు వేసే ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేయదలచిన అభ్యర్థులకు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారు ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నామినేషన్లను దాఖలు చేసే విధానం, వివిధ అనుమతులకు సువిధ యాప్ ద్వారా ధరఖాస్తు చేసే విధానం తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమావేశం నిర్వహించి పసనిర్వహించి అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను నిర్వహిం చేందుకు జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కొత్తగా హెూమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశ పెట్టిందని తెలిపారు. వయసు 85 ఏళ్ల పైబడినవద్ధులకు, 40శాతం వికలాంగత్వం ఉండి నడవలేని స్థితిలో ఉండి మంచానికే పరిమిత మైన వికలాంగులకు ఇంటి నుంచే ఓటింగ్ను నిర్వహిస్తారన్నారు. వికలాంగులు తదిత రులు తాము పోలింగ్ కేంద్రానికి చేరుకోవ డానికి ఏర్పాట్లు చేయాలని ఎన్నికల అధికారులకు దరఖాస్తు స్పెక్ట్రమ్ యాప్ ద్వారా చేసుకుంటే, ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తారని తెలిపారు ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అత్య వసర సేవల ఉద్యోగుల కోసం మే మొదటి వారంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తామన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులు తమ ఆస్తులు, తమపై నమోదై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను తప్పని సరిగా వెల్లడించాల్సి ఉందన్నారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేసే విధానం, నిబంధనలు, జత పరచా ల్సిన పత్రాలు, తదితర అంశా లను వివరించారు. ఎపిక్ కార్డులు ఆలస్యంగా రావ డంతో ఈ నెలాఖరు లోగా వాటి పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఈ నెల నాలుగో తేదీన రాండ మైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి 7 అసెం బ్లీ నియోజక వర్గానికి పోలింగ్ సిబ్బందిని కేటాయించి తదుపరి శిక్షణ కార్యక్రమాలు అసెంబ్లీ ఆర్వో స్థాయిలో ఉంటాయ న్నారు. ఒక అభ్యర్థి ఒక ఎన్నికల్లో గరిష్ఠంగా రెండు చోట్ల మాత్రమే పోటీ చేసే అవకాశం ఉందన్నారు. బ్యాలెట్ పత్రాలపై సంతకాలు ముద్రించడం కోసం, అభ్యర్థులు ఎటువంటి రాజకీయ గుర్తులు లేని తమ ఫోటోను జత చేయాల్సి ఉంద న్నారు. నామినేషన్ పత్రాలను మాత్రం భౌతికంగానే దాఖలు చేయాల్సి ఉంటుం దన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఎం. వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ తరపున యార్లగడ్డ రవీంద్ర, బిజెపి తరపున దూరి రాజేష్, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు, వైసిపి తరపున సంసాని నాని, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రవీణ్ బహుజన సమాజ్ పార్టీ తరపున కెఎస్‌ఎల్ భవాని, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి రాజేశ్వరరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- అమలాపురం(అల్లవరం)



రాజేశ్వరావు దంపతులను సత్కరిస్తున్న సహ ఉద్యోగులు

గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగ విరమణ చేసిన అడబాల రాజేశ్వరరావు (రాజా) సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. అల్లవరం మండలంలో తాటి కోన, గుడాల పంచాయతీల కార్యదర్శిగా విధులు నిర్వహించి గత నెల మార్చి 31న ఆయన ఉద్యోగ విరమణ చేశారు. ఈసందర్భంగా రాజేశ్వరరావు (రాజా) దంపతులను అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ బిఎస్.కృష్ణమోహన్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు దంపతులకు పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు. రాజేశ్వరరావు సేవలను ప్రశంసించారు. ఎంపిడిఒ మాట్లాడు తూ అంకితభావంతో విధులు నిర్వహించి అందరి మన్న నలు పొందిన వ్యక్తి రాజేశ్వరరావు అని కొనియాడారు. కార్యక్రమంలో పంచా యతీరాజ్ కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షులు ఆర్‌ఎస్‌ఎస్ సురపరాజు, ఇఒపిఆర్‌డి ఎన్‌వివి.సత్యనారాయణ, ఎంఇఒ కిరణ్ బాబు, ఆర్‌డబ్ల్యుసి ఎఇ స్వామి, ఎపిఒ శ్రీనుబాబు, సహచర కార్యదర్శులు సచివా లయ ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

8వ తేదీలో ముగియనున్న 'టెన్త్' ముల్యాంకనం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం జెడ్‌పి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల్లో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 8వ తేదీతో ముగియనుందని డిఇఒ ఎం. కమలకుమారి అన్నారు. మంగళవారం మూల్యాంకనం సంబంధించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయానికి అనుగుణంగా జవాబు పత్రాలు మూల్యాంకనం జరుగుతుందన్నారు. పదవ తరగతికి సంబంధించి ఎనిమిది సబ్జెక్టులకు సంబంధించి 1, 88,751 సమాధాన పత్రాలు వచ్చాయని జవాబు పత్రాలు మూల్యాంకనంలో చీఫ్ ఎగ్జామినర్స్ గా 101, అసిస్టెంట్ ఎగ్జామినర్స్‌గా 601, స్పెషల్ అసిస్టెంట్లుగా 201 మంది సిబ్బందిని నియమించామన్నారు. 25 మందిని కోడింగ్ విధులకు నియమించామన్నారు.

వైసిపి బూత్ కన్వీనర్లతో రాపాక సమావేశం

ప్రజాశక్తి-రాజోలు

తాటిపాకలో రాజోలు మండల పరిధిలో గల వైసిపి బూత్ కన్వీనర్లతో మంగళవారం ఆపార్టీ మండల కన్వనర్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్వహించారు. రాజోలు ఎంఎల్ఎ, అమలాపురం వైసిపి పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని బూత్ కమిటీ సభ్యులు సంప్రదించి వైసిపి ప్రభుత్వంలో ఆ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా లోటుపాట్లు ఉండరా దనే లక్ష్యంతో బూత్ కమిటీలను పక్కాగా నియమిం చామని ప్రతి ఇంటితోనూ పార్టీ క్యాడర్ మమేకం అవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థి,మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సచివాలయ కన్వీనర్లు, గహసారథులు కలిసి వైసిపి గెలుపే ప్రధానంగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజా, ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రోజారమణి, వైసిపి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో వైసిపి ఎన్నికల ర్యాలీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం లోని పామర్రు గ్రామం లో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు పెద్దలు ఆయన ఘనస్వాగతం పలికారు. సూర్య ప్రకాష్ స్థానిక ప్రజలు తో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సిహెచ్ గున్నేపల్లి, లంక ఆఫ్ తానేలంక, గురజాపు లంక తదితర గ్రామాల్లో మంగళవారం ఉమ్మడి టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గొలకోటి దొరబాబు, దాట్ల పథ్వి, చిక్కాల అంజిబాబు, యాళ్ళ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దకొత్తూరు గ్రామ శివారు జానకిరామ రైస్ మిల్లు ఎదురుగా మంగళ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం రామచంద్రాపురం మండలం ఓదూరు గ్రామానికి చెందిన బుంగా తనీష్ మాధవన్(15) మోటారు సైకిల్‌పై తన స్నేహితుడును కలవ డానికి వేములవాడకు బయలుదేరాడు. పెదకొత్తూరు గ్రామ శివారున గల జానకిరామ రైస్ మిల్లు వద్ద కాకినాడ నుంచి రామచంద్రపురం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆ బాలుడు మృతి చెందినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని ఎండపల్లి గ్రామానికి చెందిన కరణం సత్తిబాబు(50)రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు..వాకతిప్ప నుంచి సైకిల్ పై వస్తుండగా ఉప్పాడ నుంచి వచ్చే లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్తిబాబుకి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు కొత్తపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లె క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూలస్థానం వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం 216ఏ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. స్థానికుల వివరాలు ప్రకారం రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను అదే మార్గంలో వెళుతున్న టిప్పర్ లారీ ఢీకొంది. దీంతో ట్రాక్టర్ పై కూర్చున్న మూలస్థాన అగ్రహారానికి చెందిన ఎం.రామకష్ణకు తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. అలాగే మొదటిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొని, తర్వాత ట్రాక్టర్‌ను ఢీకొన్నట్లు, ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలిపారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా భారీ క్రేన్‌తో వాహనాలను పక్కకు తొలగించారు. తీవ్ర గాయాలైన రామకృష్ణను రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్ సైకిల్ చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ చోరీ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అంగర ఎస్ఐ అందే పరదేశి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం అంగర గ్రామానికి చెందిన మోటిపల్లి సురేంద్ర, కోరుమిల్లి గ్రామానికి చెందిన సుంకర నరేష్ మోటార్ సైకిల్‌ను చోరీ చేశారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు వారి వద్ద నుంచి సోమవారం మోటార్ సైకిల్ ను స్వాధీనపరుచుకున్నామన్నారు. నిందితులను ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

వరకట్నం కేసులో ఐదుగురికి జైలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వరకట్నం కేసులో ఐదుగురికి జైలు, జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారని ఎస్‌పి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. శ్రీకాకుళానికి చెంది శ్రీదంతా లక్ష్మీలావణ్య, రాజమహేంద్రవరానికి చెందిన కానిస్టేబుల్ గుజ్జల రవికి ఇచ్చి 2019 ఫిబ్రవరి 10న వివాహం చేశారు. రాజమహేంద్రవరంలోని రైల్వే క్వార్టర్స్‌లో కాపురం పెట్టారు. కొంత కాలం వీరి కాపురం సజావుగానే సాగింది. తరువాత నుంచి అధిక కట్నం కోసం లావణ్యను భర్త రవి, మామగారు రాములు, అత్త రమణమ్మ, ఆడపడుచులు బొమ్మిడి సుందరమ్మ, తుంగాన జయలక్ష్మి వేధింపులకు దిగారు. దీంతో 2021సెప్టెంబర్ 11న లావణ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనిపై లావణ్య తండ్రి శ్రిదంతా నరసింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి టూ టౌన్ సిఐ ఎ.వెంక టేశ్వరరావు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో గుజ్జల రవికి ఏడేళ్ల జైలు, రూ.10వేల జరిమానా, మిగిలిన వారికి మూడేళ్ల జైలు, రూ.వేయి చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. ఈ కేసులో ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన డిఎస్‌పి అంబికాప్రసాద్, టుటౌన్ సిఐ వి.శ్రీని వాసరావు, పిపి ఎం.ఎ.భాషా, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.శ్రీనివాస్‌రావులను ఎస్‌పి అభినందించారు.

సారా కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

సారా బట్టీలపై దాడులు నిర్వహించి బెల్లపు ఊట, సారాను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్ రామారావు పర్యవేక్షణలో దేవరపల్లి సిఐ బాలసురేష్, ఎస్ఐ కెసతీష్‌కుమార్, సిబ్బందితో గోపాలపురం శివారు వడ్లవాని చెరువు వద్ద గల మెట్టపై సారా బట్టీపై దాడులు నిర్వహించారు. బుచ్చిపాలెం గ్రామానికి చెందిన బొమ్మిన లక్ష్మణరావు, స్వాతి భానుప్రసాద్‌లను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో 120 లీటర్ల సారాను సీజ్ చేసి, 5వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారా తయారీకి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు, డ్రమ్ములు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

ధర్మారావుకు కాంగ్రెస్ టిక్కెట్ కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి- ముమ్మిడివరం

రాబోవు సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా లో ముమ్మిడి వరం నియోజక వర్గం అసెంబ్లీ అభ్యర్థిగా పాలేపు ధర్మారావు ను మంగళవారం ప్రకటించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన సేవల ను గుర్తించి అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. పార్టీ గెలుపునకు కార్యకర్తలు, నాయకులుతో కలిసి సమిష్టిగా పని చేసి విజయం సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

వరికోత యంత్రాలకు పెరుగుతున్న డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

దాల్వా పంటలు పూర్తిగా పండి కోతలకు సిద్ధమవుతున్న తరుణంలో పెద్ద ఎత్తున వరికోతయంత్రాలకు డిమాండ్ పెరిగింది. పెద్ద ఎత్తున హార్వెస్టర్లు రామచంద్రపురం, కె.గంగవరం మండలానికి తరలివచ్చాయి. రామచంద్రపరం 17200 ఎకరాలు, కె.గంగవరం 15600 వరి సాగైంది.

వేసవి తాపానికి కూలీలు ఎవరు పొలం పనులకు రాకపోవడంతో రైతులంతా వరికోత యంత్రాల పైనే ఆధారపడు తున్నారు. దీంతో పెట్టుబడిదారులంతా వ్యవసాయ రంగంలో ఆధునిక యంత్రాలు ఉపయోగించి వరి కోతలు పూర్తి చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనూ పశ్చిమగోదావరి జిల్లాలోనూ వరి అధిక శాతం పండించడంతో వరికోత యంత్రాలకు మంచి డిమాండ్ ఏర్పడింది. దీంతోపాటుగా సాంప్రదాయ వ్యవసాయ కూలీలను ఉపయోగించడంతో కూలీలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ఎకరాకు రూ.పదివేలు ఖర్చు అవుతుండగా హార్వెస్టర్లకు రూ.4,000 తోనే వరి కోత పూర్తి చేయడం ధాన్యం నేరుగా రైతుగా అందిస్తారు. దీంతో సాంప్రదాయ కూలీలతో కోతలు కోసి కుప్ప వేసి, ఆపై నూర్పిడి చేయడానికి ఎకరాకు రూ.15వేల నుంచి రూ.20వేల ఖర్చు అవుతుండగా ఆధునిక యంత్రాలైన హార్వెస్టర్లు డబ్బా మిషన్లతో వరి కోతలు నూర్పిడి పూర్తి చేయడం వల్ల రైతుకు రూ.5000 మించి ఖర్చు అవడం లేదు. దీంతో రైతులంతా వరి కోతలకు హార్వెస్టర్లు వైపే మొగ్గు చూపుతున్నారు. హార్వెస్టర్ల యజమానులు ఈ విషయాన్ని గమనించి పెద్ద ఎత్తున తెలంగాణ లోని కరీంనగర్ జిల్లాల నుంచి అదేవిధంగా రాయలసీమ జిల్లాల నుంచి పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున ఆర్వెస్టర్లను ఉమ్మడి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలో దిగుమతి చేశారు. ఈ నెల 15 నుండి కోతలు ముమ్మరంగా ప్రారంభమవుతున్న వేళ హార్వెస్టర్లకు మంచి డిమాండ్ ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి ఈ ప్రాంతాలకు వాటిని దిగుమతి చేసి తద్వారా పెట్టుబడుదారులు అధిక లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు ఎండాకాలంలో కూలీలు వ్యవసాయ పనులకు అంతగా సంసిద్ధులు కానందున రైతులు సైతం ఆధునిక యాంత్రాలతోనే దాల్వా పనులకు సిద్ధమవుతున్నారు. హార్వెస్టర్లు ఉపయోగించడం వల్ల రోజుకు పది నుంచి 20 ఎకరాల వరకు వరి కోతలు కోసే వీలుంటుంది. దీంతో ఒకవైపు డబ్బు మరొక వైపు సమయం ఆదా అవుతుందని రైతన్నలు భావిస్తున్నారు.

సమయం ఆదా అవుతుంది

వరి కోత యంత్రాలతో సమయం ఆదా అవుతుంది. ఎండాకాలంలో కోతలకు కూలీలు కూడా విముఖత చూపుతున్నారు. ఎకరం పంట భూమి కోయడానికి, కుప్ప వేయడానికి సుమారు రూ.20 వేల వరకూ ఖర్చు అవుతుంది. వరి కోత యంత్రంతో ఎకరాకు రూ.5వేలు తీసుకుంటున్నారు. రాత్రి సమయంలోనూ వరి కోతలు కోసేందుకు క యంత్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని మీరయ్య ప్రజాశక్తికి వివరించారు.

-దొంగ మీరయ్య, కౌలు రైతు, రాళ్లగుంట గ్రామం

ఇతర జిల్లాల నుంచి తీసుకువచ్చిన వరికోత యంత్రాలు

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడగాల్పులకు గురికాకుండా విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటన ద్వారా కోనసీమ ప్రజలకు పిలుపునిచ్చారు. వడగాల్పులు మూలంగా తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం వస్తుందన్నారు స్థానికంగా ఉన్న వాతావరణ సమాచారం తెలుసు కుంటూ అప్రమత్తంగా ఉండాల న్నారు. తరచుగా టివి, రేడియో వార్తలు వింటూ వార్తా పత్రికలు చదివి ఆ ప్రకారం నడుచుకోవా లన్నారు. నెత్తికి టోపి, లేదా రుమాలు కట్టుకొని. తెలుపురంగు గల ఖద్దరు వస్త్రాలను ధరించాలన్నారు. అదే విధంగా కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాల న్నారు.వీలైనంత వరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించాలని దాహం వేయకపోయిన తరుచుగా నీటిని తాగాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిన నీటినితాగాలన్నారు.వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిం చాలన్నా రు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు గాని, నిమ్మరసంగాని, కొబ్బరి నీరు గాని తాగాలన్నారు. తీవ్రమైన ఎండలో బయటికి వచ్చినప్పుడు తలతిరుగుట, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుడిని సంప్రదించాల న్నారు. ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోవాలని, ఫ్యాను వాడాలన్నారు. చల్లని నీటితో స్నానం చేయాలని సూచించారు..తక్కువ ఖర్చుతో కూడిన చల్లదనం కోసం ఇంటిపై కప్పులపై వైట్ పెయింట్ కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మో కోల్ ఇన్సులేషన్ ను ఉపయోగించాలన్నారు. మేడపైన మొక్కలు, ఇంట్లోని మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్ భవనాన్ని చల్లగా ఉంచు తాయన్నారు. అదే విధంగా ఉష్ణతాపాన్ని తగ్గిస్తా యని ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు ఎండలో గొడుగు లేకుండా తిరగరా దని వేసవికాలంలో నలుపు రంగు, మందంగా ఉండే దుస్తులు ధరించ రాదని. మధ్యా హ్నం తరువాత 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల మధ్యకాలంలో బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిచేయరా దన్నారు. బాలింతలు, చిన్నపిల్లలు, వద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. వీరిపై ఎండ ప్రభావం త్వరగా చూపే అవకాశం ఉందన్నారు. శరీరాన్ని డిహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ కార్బొనేటెడ్ శీతల పానీ యాలు, మానుకోవాలన్నారు, అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్థాలను తీసుకోవద్దన్నారు. ప్రకాశించే బల్బులను వాడటం మానుకోవాలని. అవి అనవసర మైన వేడిని విడుదల చేస్తాయ న్నారు. వడగాల్పులు వీచే పరిస్థి తులు చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు.

ముఖ్యంగా శిశువుల వద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించా లన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారిలో వేడి జబ్బు లక్షణాలు పెరిగే అవకాశం ఉంద న్నారు. జిల్లాలోని లైన్ విభాగాలతో సమన్వయం చేయడం ద్వారా అన్ని రకాల ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు, గొడుగు, టోపీ, బూట్లు లేదా చప్పుల్స్ ధరించాలన్నారు. బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను చేయరాదన్నారు. ఒఆర్ఎస్ ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, బియ్యం నీరు, నిమ్మకాయ నీరు, మజ్జిగ మొదలైనవి వాడాలని, ఇవి శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయ పడతాయన్నారు. జంతువులను నీడలో ఆశ్రయం కల్పించి వాటికి త్రాగడానికి పుష్కలంగా నీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండల తీవ్రత పెరుగు తుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైందని. ప్రజలు డీహైడ్రేషన్, వడదెబ్బ బారిన పడకుండా చర్యలు ముమ్మరం చేసిందన్నారు. ఎండల

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-అయినవిల్లి

వెలువలపల్లిలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బూల కృష్ణమూర్తికి కుటుంబ సభ్యులను జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు .అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న చిటికెన నాని కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. అనంతరం గిడ్డి టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ ఇంటిలో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నియోజక వర్గంలోని సమస్యలపై చర్చించారు. గిడ్డి సత్యనారాయణను జోగేష్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సలాది బుచ్చిరాజు పోలిశెట్టి రాజేష్ కుప్పాల రాంబాబు అందే సత్యనారాయణ మేడిశెట్టి నాగబాబు పరమట నాని మేడిశెట్టి శంకర్రావు చింతా వనములురావు మేడిశెట్టి భగవాన్ పరమట మోహన్ సవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దూరులో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పెద్దూరులో మంగళవారం ఎం ఎల్ సి బొమ్మి ఇజ్రాయిల్ మాదిగలతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో సిఎం జగన్ మాదిగలకు సముచిత స్థానం కలించారని అన్నారు. మరో సారి జగన్‌ను సిఎంగా చేసేందుకు మాదిగలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాదిగ నాయ కులు తొత్తరమూడి బాబులు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళ వారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు క్రమబద్ధమైన ఓటరు విద్య ఎన్నికలలో భాగస్వా మ్యం లో భాగంగా ఎన్నికల సంఘం ఏర్పడిన మొట్టమొదటి నుంచి ఇప్పటివరకు ఓటింగ్ నిర్వ హణ తీరును బ్యాలెట్ ఓటింగ్, ఎలక్ట్రానిక్ ఓటింగ్, ఓటర్ వెరిఫై బుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ విధా నాలు ప్రతిబించే విధంగా సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది డ్వాక్రా, మెప్మా సభ్యులతో భారత దేశ చిత్రపటాన్ని రూపొందించి ఓటు హక్కు వినియో గం, ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాలను ఎన్నికల పండగ దేశానికే గర్వకారణం (దేశ్ కా గర్వ్) పేరిట నిర్వహించారు. జిల్లా రెవె న్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వచ్చే నెల 13న జరగనున్న సార్వ త్రిక ఎన్నిక ల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచిం చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎ.మధుసూదన రావు, ఎపిడి ఎంఎం.జిలాని, సర్వ శిక్ష అభియాన్ డ్వాక్రా మెప్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ జోషికి సౌండ్ సిస్టం ను అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

మొబైల్ సౌండ్ సిస్టమ్ అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నంగవరంలో మంగళవారం శ్రీ భీమేశ్వర టెంట్ హౌస్ లైటింగ్ సౌండ్స్ అండ్ జనరేటర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు చప్పిడి దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రయోజనార్థం ఎస్ఐ కెఎం జోషికి మొబైల్ పోర్టబుల్ సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి కుంపట్ల సురేష్, ఉపాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ, అడపా సత్తిరాజు, పలివెల రాంప్రసాద్, బి.సూరిబాబు, పెయ్యల ఆదినారాయణ, శీలం నాగబాబు, సలాది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

100 మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండల పరిధిలోని చెయ్యేరు గ్రామము నుంచి 100 మంది వైసిపి కార్యకర్తలు ఆ పార్టీని వీడి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ బుచ్చిబాబు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సర్పంచ్ చెల్లి సురేష్ ఆధ్వర్యంలో వీరి చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి.వివేకానంద, గుత్తుల సాయి, అశోక్, నాగిడి నాగేశ్వరరావు, నడుంపల్లి సుబ్బరాజు, దాట్ల పవన్, సుధా బాబురావు నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆనూరు విద్యుత్తు సబ్ స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కల్గుతుందని ట్రాన్స్‌కో ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల ఆనూరు 33/11 కెవి పరిధిలోని ఆనూరు, కొండపల్లి, వాలు తిమ్మాపురం తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. దీనిని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పోరాట యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతిని కామనగ కోనసీమ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు రాజులపుడి వెంకటేశ్వరరావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కామన గంగాధరరావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు రాజులపుడి సత్యనారాయణ, రాజులపుడి మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మెర్లపాలెం గ్రామంలోని సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. పలువురు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దళితులు చైతన్యవంతం కావాలని పిలుపు

ప్రజాశక్తి -మామిడికుదురు

దేశంలో సంభవిస్తున్న విపత్కర పరిస్థితులను అర్థం చేసుకుని దళితులు చైతన్యవంతం కావాలని దళిత చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. నగరం లో భారత్ నగర్ నందు మంగళవారం దళిత చైతన్య వేదిక సమన్వయకర్త బత్తుల జనార్దనారావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. దళిత చైతన్య వేదిక ఉపాధ్యక్షుడుగా చిలకపాటి శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మందపాటి రాజేశ్వరరావును నియమిస్తూ నియామక పత్రాలను వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ అందించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ రాజోలు, మామిడికుదురు మండలాల్లోని గ్రామాల్లోనున్న అంబేద్కర్ యువజన సంఘాలు, జై భీం సంఘాలు, దళిత సంఘాలు రాజోలు నియోజకవర్గ జెఎసి నాయకుల సూచనలను అనుసరించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సమతా సంఘ మిత్ర సొసైటీ అధ్యక్షులు తెన్నేటి నాగేశ్వరరావు, నాయకులు చుట్టుగుళ్ళ సత్యనారాయణ, బొడ్డపల్లి పుల్లయ్య, సరేళ్ళ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం. 3281/2023 ఇన్ ఏ.యస్. నెం. /2023

బిట్వీన్:
చెరుకుపల్లి పార్వతి అలియాస్ శివ పార్వతి ...పిటీషనర్/అప్పిలెంట్
మరియు
పోతినేని పాములు & ఇతరులు ...రెస్పాండెంట్స్
టు:
ఆర్-6:గరికపాటి వెంకటేశ్వరరావు,S/o.శివరామకృష్ణ,నివాసం: బొమ్మూరు గ్రామము, రాజమహేంద్రవరం(మం),తూర్పు గోదావరి జిల్లా.

పైనంబరులో పిటీషనర్ 46 రోజుల ఆలస్యంతో అప్పీలు దాఖలు చేసినారు. సదరు పిటీషన్లో శ్రీ కోర్టువారు 6వ రెస్పాండెంట్ అయిన మీకు అనేకసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు ఈపత్రికా ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డర్‌వేసియున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తం సదరు కేసు ది.03-05-2024న వాయిదా వేసియున్నారు. కావున పై తెల్పిన వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పైన తెల్పిన కోర్టువారి యెదుట ది.03-05-2024న ఉ॥గం॥10.30 ని.లకు హాజరై మీ యొక్క అభ్యంతరములను, ఆక్షేపణలను తెలియపరచుకో వలసినదిగా కోరడమైనది. అటుల కానియెడల ఎవరికి ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరములు లేనట్లుగా పరిగణించి పైతెల్పిన పిటీషన్ను శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేదీ: 03-05-2024.

డి. నాగబాబు,
పిటీషనర్/అప్పిలెంట్ తరపు అడ్వకేటు, గుంటూరు. సెల్: 9440759153

గ్రామపంచాయతీ కార్యాలయము, ములగపూడి

ఠి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ములగపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **తమరాల సత్యనారాయణ**
సర్పంచ్, ములగపూడి గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **ఎస్.విమలకుమారి**
పంచాయతి కార్యదర్శి, ములగపూడి గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, బలరామపురం

ఠి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని బలరామపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **పైల సీత**
సర్పంచ్, బలరామపురం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **మల్లేశ్వరరావు**
పంచాయతి కార్యదర్శి, బలరామపురం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, శృంగవరం

ఠి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని శృంగవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **పులుగు ఏసుబాబు**
సర్పంచ్, శృంగవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **మల్లేశ్వరరావు**
పంచాయతి కార్యదర్శి, శృంగవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, గుమ్మరేగుల

ఠి.క. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని గుమ్మరేగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుద్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **రాపర్తి రామకృష్ణ**
సర్పంచ్, గుమ్మరేగుల గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **జి.సుధాకర్**
పంచాయతి కార్యదర్శి, గుమ్మరేగుల గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 22/2023 in O.S. 127/2021

Between:
మత్సా రమామణి ...డిక్రీహోల్డర్
మరియు
రెడ్డిపల్లి వీర్రాజు ...జడ్జిమెంట్‌డెటార్
టు : జడ్జిమెంట్‌డెటార్
రెడ్డిపల్లి వీర్రాజు, S/o. (లేటు) రాధాకృష్ణ, హిందూ, వయస్సు 36 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-162, హైస్కూల్ రోడ్, ఎండపల్లి గ్రామం, యు. కొత్తపల్లి మండలం, పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి

DHrకు మీ నుండి రావలసిన డిక్రీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న పై నెంబరు గల E.P.లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయుములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల E.P. **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.01-4-2024 పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 21/2023 in O.S. 151/2021

Between:
మత్సా అచ్యుతం ...డిక్రీహోల్డర్
మరియు
రెడ్డిపల్లి వీర్రాజు ...జడ్జిమెంట్‌డెటార్
టు : జడ్జిమెంట్‌డెటార్
రెడ్డిపల్లి వీర్రాజు, S/o. (లేటు) రాధాకృష్ణ, హిందూ, వయస్సు 36 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-162, హైస్కూల్ రోడ్, ఎండపల్లి గ్రామం, యు. కొత్తపల్లి మండలం, పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి

DHrకు మీ నుండి రావలసిన డిక్రీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న పై నెంబరు గల E.P.లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయుములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల E.P. **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.01-4-2024 పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 50/2023

Between:
నధ్యాల సూర్య కుమారి ...Plaintiff / వాది
మరియు
కానూరి శంకరరావు...Defendant / ప్రతివాది
టు : ప్రతివాది / డిఫెండెంట్ :
కానూరి శంకరరావు, S/o. అప్పారావు, C/o. వందన నరశింహమూర్తి, డో.నెం. 1-19-69, అంబేద్కర్ నగర్, వెంకట సూర్య సినిమా హాల్ దగ్గర, ప్రైవేట్ ఉద్యోగి, ఏలేశ్వరం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి.

పై దావా వాది గారికి మీ వద్ద నుండి రావలసిన బాకీ నిమిత్తం దాఖలు చేసుకున్న దావాలో మీకు శ్రీ కోర్టువారు మీకు ఎన్నిపర్యాయుములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల దావా **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై దావాలో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.01-4-2024 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.P. No. 760/2021

Between:
Gurram Sai Chandra Sree, D/o. Gurram Rama Krishna, Hindu, aged 15 years, Student, D/o. Alapati Gopi Rajani, resident of Door No. 2-121, Rapaka, Hamlet Village of Raghudevapuram, Seetanagaram Mandal, East Godavari District.
(The plaintiff being minor represented by her mother & natural guardian Alapati Gopi Rajani)
...Plaintiff
AND
Gurram Rama Krishna and Others
...Defendants
D-1: Gurram Rama Krishna, Son of Satyanarayana, Hindu, aged 50 years, Property, resident of Rapaka, Hamlet Village of Raghudevapuram, Seethanagaram Mandal, E.G.Dist.,
...1st Defendant

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 29-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.నందకిషోర్**
03-4-2024 అడ్వకేట్, రాజమండ్రి